సంపుటి :02 సంచిక :67 పేజీలు :06

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

వెల ₹5

శుక్రవారం 25, ఏప్రిల్ 2025

## ఏ మొఖం పెట్టుకొని వస్తున్నవ్ ?



- జర్నలిస్టులను మోసం చేశావ్
- హామీలన్నీ విస్తరించి ప్రజలను వంచించావ్
- రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఘనత మీది
- మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఫైర్

> 06



## కొలిక్కి!

మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు అడ్డంకులు తొలిగిపోతున్నాయి. భూనిర్వాసితులతో అధికారులు జరిపిన చర్చలు కొలిక్కి వస్తున్నాయి. కొద్ది రోజుల కింద జరిపిన చర్చల్లో ఎకరానికి రూ. 98 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం సముఖత వ్యక్తం చేయగా.. రైతులు అంగీకరించలేదు. ఎయిర్‌పోర్ట్‌కు 253 ఎకరాలు అవసరంకాగా, భూసేరణకు ఈనెల 30 వరకు డెడ్‌లైన్ ఉంది. దీంతో ఒకటి, రెండు రోజుల్లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద మరోమారు రైతులతో సమావేశమై చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఎకరానికి రూ. 1.20 కోట్లు చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఎకరానికి రూ.1 కోటి నుంచి .. రూ.కోటి 5 లక్షల వరకు పరిహారం చెల్లించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ధర ప్రకారం.. భూసేకరణ కోసం రైతులకు పరిహారంగా రూ. 253 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- తుది దశకు మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ
- భూనిర్వాసితులతో పలు దఫాలుగా అధికారుల చర్చలు
- రూ. కోటి 20 లక్షలు ఇవ్వాలని రైతుల డిమాండ్
- ఎకరానికి రూ. 98 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం సుముఖత
- ఒకటి, రెండు రోజుల్లో మరోమారు చర్చలు !
- రూ. కోటి.. కోటి 5 లక్షల వరకు చెల్లించే అవకాశం
- ఈనెల 30 వరకు డెడ్‌లైన్

> 04



## హరీష్‌రావు ఎక్కడ?

> 03

### సభకు మరొక్క రోజే ఉన్నప్పటికీ కనిపించని మాజీ మంత్రి

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించనున్న భారీ సభకు మరొక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో అధినాయకత్వం బిజీబిజీగా ఉంది. అధికారం కోల్పోయిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో అటు పార్టీ శ్రేణులతోపాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈక్రమంలోనే సభను అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభగా చరిత్రలో నిలిచిపోతుందంటూ చెబుతున్నారు. స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తోపాటు ముఖ్య నేతలంతా ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మాత్రం సభా ఏర్పాట్లకు దూరంగా ఉంటుండటం చర్చనీయాంశమైంది. మాజీ మంత్రులు, రాష్ట్రంలోని ముఖ్య నేతలంతా ఎల్కతుర్తికి వచ్చి సభా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించినప్పటికీ.. ఇంత వరకు హరీష్‌రావు మాత్రం జిల్లాలో అడుగుపెట్టలేదు, ఏర్పాట్లు పరిశీలించలేదు. దీంతో 27న జరిగే బహిరంగ సభకైనా హాజరవుతారా లేదా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలో జిల్లాలో నిర్వహించిన సభలకు అన్నీతానై ముందుండి నడిపిన ట్రబుల్ షూటర్ ఇప్పుడెందుకు హాజరుకా లేదంటూ పార్టీలో, ప్రజల్లో హాట్ డిస్కషన్ నడుస్తోంది.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ముఖ్య నేతలంతా బిజీబిజీ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పార్టీ అధినేత కేసీఆర్
- శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న కేటీఆర్, కవిత..
- ఏర్పాట్లకు ఎందుకు దూరంగా ఉంటున్నాడనే ప్రశ్నలు
- అసలు 27న అయినా హాజరవుతారా..? లేరా..? అంటూ నేతల్లో సందేహాలు
- ట్రబుల్ షూటర్ తీరుపై పార్టీలో, ప్రజల్లోనూ హాట్ డిస్కషన్

## పోలీస్ వర్సెస్ రెవెన్యూ



- రెండు శాఖల మధ్య ఇసుక అక్రమ రవాణా చిచ్చు
- ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటున్న అధికారులు
- ఇసుక మాఫియాకు కొమ్ముగాస్తున్న ఓ తహసీల్దార్ !
- అక్రమ రవాణాకు అడ్డువస్తున్నాడని ఆర్ఐ బదిలీ !
- నాకు తెలియకుండా ట్రాక్టర్లు ఎందుకు పట్టుకున్నావ్ అంటూ ఆగ్రహం
- ఎస్సైపైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు

> 06

## ఆపరేషన్ కర్రెగుట్టలు ఆపండి

- మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి
- నార్త్ వెస్ట్ బస్తర్ బ్యూరో ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో లేఖ
- చర్చలకు సిద్ధంగా ఉన్నామని మరోమారు ప్రకటన

> 06

## ఎంవీఐ నివాసంలో ఏసీబీ రైడ్స్

మానుకోటలోని నివాసంలో తనిఖీలు

- బంధువుల ఇండ్లలోనూ సోదాలు
- లంచం తీసుకుంటూ గతంలో సస్పెండైన గౌస్‌పాషా

> 05

# పాకిస్తాన్ టెర్రరిస్టులను తరిమికొట్టాలి

- **చిట్యాల మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ రాజ్ మహమ్మద్**
- **మృతుల ఆత్మశాంతి కోసం మసీదుల్లో ప్రార్థనలు**

అక్షర దర్బార్, చిట్యాల : అమాయక పౌరుల ప్రాణాలు తీసిన పాకిస్తాన్ టెర్రరిస్టులను తరిమి తరిమి కొట్టాలని చిట్యాల మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్ అన్నారు. ఈనెల 22వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పైల పహల్గాంలో పాకిస్తాన్ టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతికి సంతాప సూచకంగా శుక్రవారం చిట్యాల మండల కేంద్రం, మండలంలో ఉన్న మసీదుల్లో ముస్లిం సోదరులు అందరూ నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాలను చేసేవారిని తరిమికొట్టాలని అన్నారు. ప్రధానంగా టెర్రరిస్టులు కాల్పులు జరిపిన సమయంలో కాశ్మీరు వస్త్ర వ్యాపారి నాజా కతలి, సయ్యద్ ఆదిల్ హుస్సేన్ వీరోచితంగా పోరాడి చాలామంది టూరిస్టుల ప్రాణాలు కాపాడారని ఆయన తెలిపారు. అందరం కలిసి టెర్రరిస్టుల చర్యను ఖండించాలని రాజ్ మహమ్మద్ కోరారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయండి



అక్షర దర్బార్, శాయంపేట : రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు పాల్గొన్నారు.



# అమాయకులపై ఉగ్ర దాడి అమానుషం

- తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కామిడి సతీష్ రెడ్డి
- పహల్గాం మృతులకు అశ్రునివాళులు



అక్షర దర్బార్, చిట్యాల: జమ్మూకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేయడం ఎంతో దారుణమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. చిట్యాలలో జరిగిన సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దాడిలో ప్రాణాలు వదిలిన 28మంది అమాయక పర్యాటకులకు అశ్రు నయనాలతో నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మారణకాండ సృష్టించిన ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇందుకు బాధ్యులైన పొరుగున ఉన్న దాయాది దేశానికి గట్టి జవాబూ చెప్పాలని కామిడి డిమాండ్ చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము రచయితల సంఘం తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, దేశ పౌరులతో పాటు దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీలు, విద్యా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంఘాలు ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి మద్దతు తెలిపి దేశ సమగ్రతకు భారత జాతి ఐక్యత చాటాలని సతీష్ రెడ్డి పిలుపు నిచ్చారు.

## గులాబీ జాతరకు తరలిరావాలి

అమ్మాపురం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్



అక్షర దర్బార్, తొర్రూరు : 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో భారీ ఎత్తున నిర్వహించనున్న గులాబీ రజతోత్సవ జాతరకు లక్షలాదిగా తరలిరావాలని అమ్మాపురం బఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ నెరవేర్చిందని, ప్రత్యేక రాష్ట్రంలో మెరుగైన పాలన అందించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా కేసీఆర్ నిలిపారని గుర్తు చేశారు. రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు ఓ వరం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర దర్బార్, రేగొండ/ కొత్తపల్లిగోరి: భూ భారతి చట్టంతో రైతుకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది రైతులకు ఓ వరం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక, కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడెపాక రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ రాహుల్ శర్మ, రెవెన్యూ అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ నమూనా ఇంటి పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడున్న అధికారులకు, గుత్తేదారుకు పలు సూచనలు చేశారు. ఇంటి నిర్మాణ పనులకు నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత.

రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 54 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.22,25,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా సీఈఓ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడతాయన్నారు. 60 గజాలకు తక్కువ స్థలం ఉండకూడదని అన్నారు. గతంలో బేస్ మెంట్ కట్టిన వారు, పిల్లర్స్ తీసినవారు అర్హులు కారని అన్నారు. ఇప్పుడు అందరు కూడా కొత్తగా ముగ్గు పోసి స్టార్ట్ చేయాలని సూచించారు. వారే అర్హుల జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ను లబ్ధిదారులకు వివరిస్తూ అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ రాజేశ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి 2హామీ కూలీలకు రూ.307 ..

ఎంబీలు అందిన రోజే చెల్లింపులు చేయాలి

డీఆర్డీఓ మేన శ్రీను

అక్షర దర్బార్, పరకాల : ఉపాధి కూలీలకు రూ.307 కూలీ పడేలా పని చేయించాలని డీఆర్డీఓ మేడ శ్రీను అన్నారు. పరకాల, నడికూడ, కమలాపూర్ మండలాల పరిధిలోని యంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ నుంచి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా చూడాలని, వారికి ప్రతి రోజూ రూ.307 వచ్చేలా పని చేపించాలని ఏపీఓలు ,టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ రావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కమలాపూర్ నడికూడ, ఎంపీడీఓలు గుండె బాబు, గజ్జెల విమల, ఏపీఓలు ఇందిర, విద్యావతి, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి



అక్షర దర్బార్, నెక్కొండ: మండలంలోని టేకులకుంట తండ గ్రామ పరిధిలోని రేసులబోడు తండాకు చెందిన ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు భూక్య శరత్ -స్వరూపల వివాహానికి పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, టేకుల కుంట తండా నాయకులు బాలు, మాజీ సర్పంచ్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

అక్షరదర్బార్, జనగామ: స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం జనగామ జిల్లాలో పర్యటించింది. జనగామ జనరల్ ఆసుపత్రి, కేంద్రీయ ఔషధ స్టోర్స్,యూపీహెచ్ సీ, లింగాలగణపురం, రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించింది. భౌతికంగా ఉన్న మందుల స్టాకును ఈ- ఔషధీ ఆన్ లైన్ పోర్టల్ లో ఉన్న స్టాక్ తో పోల్చి చూసింది. రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేసి వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వైద్యాధికారులకు సూచించింది. ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా మందులను ఇండెంట్ పెట్టుకుని ఎప్పటికప్పుడు తెప్పించుకోవటం ద్వారా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని బృందం పేర్కొంది. రాష్ట్ర పారామెడికల్ బోర్డు సెక్రటరీ ప్రేమ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అహ్మద్ బృందానికి నేతృత్వం వహించారు. జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె మల్లికార్జున్ రావు, జనగామ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ బృందం వెంట ఉన్నారు.





## ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం..

ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దాం.

బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి.



అక్షర దర్బార్, పరకాల : ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం.. ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దాం అని పరకాల పట్టణ బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులు కదిలి రావాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి కనీ విని ఎరుగని రీతిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పరకాలను అభివృద్ధి చేశారని తెలిపారు. అలాంటి అభివృద్ధి ప్రదాత ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఈ నెల 27న నిర్వహిస్తున్నారని ఆ సభకు ప్రతి ఒక్కరూ వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.



## రజతోత్సవ సభకు రండి

* మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించిన సత్యవతి రాథోడ్

* మానుకోటలో ఇంటింటి ప్రచారం

అక్షరదర్బార్, మహబూబాబాద్: ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు రావాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 35 వార్డులో ఇంటింటికీ తిరిగి మహిళలకు బొట్టుపెట్టి సభకు ఆహ్వానించారు. పెద్ద సంఖ్యలో ఆడపడుచులు తరలివచ్చి సభను విజయవంతంచేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గద్దె రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ తదితరులున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న ఆర్ఐ

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : మొగుళ్లపల్లి మండలంలో ని ఇసిపేట రంగాపురం గ్రామ సమీపంలో ఇలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం రాత్రి మొగుళ్లపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ పట్టుకొని మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఆర్ ఐ తెలిపారు.

# హరీష్‌రావు ఎక్కడ ?

- 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ముఖ్య నేతలంతా బిజీబిజీ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పార్టీ అధినేత కేసీఆర్
- శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న కేటీఆర్, కవిత..
- సభకు మరొక్క రోజే ఉన్నప్పటికీ కనిపించని మాజీ మంత్రి
- ఏర్పాట్లకు ఎందుకు దూరంగా ఉంటున్నాడనే ప్రశ్నలు
- అసలు 27న అయినా హాజరవుతారా..? లేరా..? అంటూ నేతల్లో సందేహాలు
- ట్రబుల్ షూటర్ తీరుపై పార్టీలో, ప్రజల్లోనూ హాట్ డిస్కషన్



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించనున్న భారీ సభకు మరొక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో అధినాయకత్వం బిజీబిజీగా ఉంది. అధికారం కోల్పోయిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో అటు పార్టీ శ్రేణులతోపాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈక్రమంలోనే సభను అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభగా చరిత్రలో నిలిచిపోతుందంటూ చెబుతున్నారు. స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితతోపాటు ముఖ్య నేతలంతా ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మాత్రం సభా ఏర్పాట్లకు దూరంగా ఉంటుండటం చర్చనీయాంశమైంది. మాజీ మంత్రులు, రాష్ట్రంలోని ముఖ్య నేతలంతా ఎల్కతుర్తికి వచ్చి సభా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించినప్పటికీ.. ఇంత వరకు హరీష్‌రావు మాత్రం జిల్లాలో అడుగుపెట్టలేదు, ఏర్పాట్లు పరిశీలించలేదు.





దీంతో 27న జరిగే బహిరంగ సభకైనా హాజరవుతారా లేదా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలో జిల్లాలో నిర్వహించిన సభలకు అన్నీతానై ముందుండి నడిపిన ట్రబుల్ షూటర్ ఇప్పుడెందుకు హాజరుకాలేదంటూ పార్టీలో, ప్రజల్లో హాట్ డిస్కషన్ నడుస్తోంది.

### రెండుసార్లు జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ..

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత పార్టీకి పునరుత్తేజం తీసుకొచ్చే లక్ష్యంతో అధినాయకత్వం ఓరుగల్లులో రజతోత్సవ సభను ప్లాన్ చేసింది. మొదటి నుంచి ఉద్యమానికి, పార్టీకి దన్నుగా నిలిచిన వరంగల్ - కరీంనగర్ జిల్లాల మధ్యలో అత్యంత భారీగా ఏర్పాట్లు చేసింది. ఈ సభకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి సుమారు 10 లక్షల మంది జనాలను తరలించే లక్ష్యంతో నేతలు జన సమీకరణ చేపడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్, ఉమ్మడి వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతంగా ఉన్న ఎల్కతుర్తిలో నిర్వహిస్తుండడంతో ఈ మూడు జిల్లాల నుంచే అత్యధికంగా తరలించే బాధ్యతను అధిష్టానం నేతలకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఇప్పటికే అధినేత కేసీఆర్ రెండుసార్లు భేటీ అయ్యారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై ఆయన దిశానిర్దేశం చేయడంతోపాటు నియోజకవర్గాల వారిగా మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు బాధ్యతలు అప్పగించారు. ఈక్రమంలోనే ఆయా నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించిన నేతలు అధినేత అప్పగించిన బాధ్యతను నెరవేర్చాలన్న పట్టుదలతో ఉన్నారు.

### - ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్, కవిత..

27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభ ఏర్పాట్లను 23న (బుధవారం) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్, తదితర ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ బీఆర్ఎస్ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా.. గత నెల రోజులుగా వరంగల్ జిల్లా ముఖ్య నేతలైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి వంటి నేతలంతా సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# దేశం విడిచి వెళ్లిపోండి

* ఈనెల 30లోపు సరిహద్దు దాటాల్సిందే..
* పాకిస్తానీలకు డీజీపీ జితేందర్ కీలక ఆదేశాలు



అక్షరదర్బార్, హైదరాబాద్: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పని చేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాము' అని స్పష్టం చేశారు.

# అంతిమ సంస్కారానికి ఆర్థిక సాయం

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: వెంకటాపురం మండల టీడీపీ సీనియర్ నేత చిత్తపురి సత్యనారాయణ శుక్రవారం అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నేత ఆత్మకూరి పట్టాభి మృతుడి భార్యకు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని దహన కార్యక్రమం కోసం అందజేశారు.





# చక్రతండా దుర్గమ్మ గుడికి మైక్ సెట్ బహూకరణ

**సొంత ఖర్చులతో అందించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి**



అక్షర దర్బార్, గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చక్రతండా గ్రామంలోని దుర్గమ్మ దేవాలయానికి శుక్రవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి తన సొంత ఖర్చులతో మైక్ సెట్ అందజేశారు. ఆలయ అవసరాలకు గానూ తండావాసుల కోరిక మేరకు ప్రదీప్ రెడ్డి తన సొంత ఖర్చులతో యాంప్లిఫైయర్, రెండు మైకులు, మౌత్ వాయిస్ స్పీకర్ అందించారు. ముందుగా ప్రదీప్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దుర్గమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, మాజీ సర్పంచ్ బానోతు శంకర్, కాంగ్రెస్ నాయకులు సంజీవ, భద్రయ్య, ఈరు, భద్ర, కోట్యా, రావూజీ, లక్ష్మ, ఉమ, కిషన్, వీరన్న, బాల్య, నూనవతు రాజు, భూక్య రాజు, బానోతు చోక్లా, ఈరు, లకావతు బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ ఫూల్

- రిటైర్మెంట్ అయినా రిలీవ్ కాని అటెండర్!
- ఉద్యోగ విరమణ కోసం వేయిటింగ్
- పట్టింపులేని అధికారులు
- 26 రోజులుగా ఎదురుచూపు.

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయంలో గత 62 సంవత్సరాల నుంచి నర్సయ్య అటెండర్ ఉద్యోగం చేస్తున్నారు. ఈయన గత మార్చి 31న ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. కానీ, అటెండర్ నర్సయ్యను అధికారులు ఏప్రిల్ ఫూల్ చేసినట్టుంది..అటెండర్ నర్సయ్య పెద్ద సార్లను నా రిటైర్మెంట్ సమయం ఎప్పుడు అని ఎన్ని సార్లు అడిగినా.. జిల్లా కేంద్రంలో నీ బయోడేటా చూడాలి.. అంటూ కాలం వెళ్లదీస్తూ.. కాలక్షేపం చేశారు. రిటైర్మెంట్ అయి 26 రోజులైనా ఇంకా విధులకు వస్తున్న అటెండర్ నర్సయ్యను 'అక్షరదర్బార్' ప్రశ్నించగా.. రిటైర్మెంట్ రోజు తెలవక రేపు మాపు అంటూ పెద్ద సార్లు కాలం గడిపేస్తున్నారు. నా రిటైర్మెంట్ ఎప్పుడో.. ఇవాళ అటో ఇటో తేలిపోతదని సమాధానం ఇచ్చారు. మొగుళ్లపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు తీర్చే అటెండర్ నర్సయ్యకు తన రిటైర్మెంట్ సమస్య తీర్చటానికి అధికారులకు సమయం దొరకటం లేదు. ఈ నెలలో నైనా విధుల నుంచి విముక్తి పొందే భాగ్యం నర్సయ్యకు లభిస్తుందా? లేదా? వేచి చూడాల్సిందే మరి..?

# కొలిక్కి!

- తుది దశకు మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ
- భూనిర్వాసితులతో పలు దఫాలుగా అధికారుల చర్చలు
- రూ. కోటి 20 లక్షలు ఇవ్వాలని రైతుల డిమాండ్
- ఎకరానికి రూ. 98 లక్షలు చెల్లించ్చేందుకు ప్రభుత్వం సుముఖత
- ఒకటి, రెండు రోజుల్లో మరోమారు చర్చలు !
- రూ. కోటి.. కోటి 5 లక్షల వరకు చెల్లించే అవకాశం
- ఈనెల 30 వరకు డెడ్‌లైన్





అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు అడ్డంకులు తొలిగిపోతున్నాయి. భూనిర్వాసితులతో అధికారులు జరిపిన చర్చలు కొలిక్కి వస్తున్నాయి. కొద్ది రోజుల కింద జరిపిన చర్చల్లో ఎకరానికి రూ. 98 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం సముఖత వ్యక్తం చేయగా.. రైతులు అంగీకరించలేదు. ఎయిర్‌పోర్ట్‌కు 253 ఎకరాలు అవసరంకాగా, భూసేరణకు ఈనెల 30 వరకు డెడ్‌లైన్ ఉంది. దీంతో ఒకటి, రెండు రోజుల్లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద మరోమారు రైతులతో సమావేశమై చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఎకరానికి రూ. 1.20 కోట్లు చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఎకరానికి రూ.1 కోటి నుంచి .. రూ.కోటి 5 లక్షల వరకు పరిహారం చెల్లించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ధర ప్రకారం.. భూసేకరణ కోసం రైతులకు పరిహారంగా రూ. 253 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది.

**- 253 ఎకరాలు అవసరం**

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి ఉంది. అయితే విమానాశ్రయం విస్తరణకు మరో 253 ఎకరాలు భూమి అవసరం కాగా, ఖిలావరంగల్ మండలంలోని గాడిపల్లి, గుంటూరుపల్లి గ్రామాల్లో 198 ఎకరాలు, నక్కలపల్లిలో 48 ఎకరాలు, ప్రభుత్వ భూమి 7 ఎకరాలు సేకరించేందుకు రెవెన్యూ అధికారులు కసర్తు పూర్తి చేశారు. భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 17న రూ. 25 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చింది. ఈమేరకు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలా వరంగల్ బండి నాగేశ్వర్‌రావుతోపాటు పలువురు రెవెన్యూ అధికారుల నేతృత్వంలో దాదాపు 203 మందికి చెందిన 253 ఎకరాలను గుర్తించి సర్వే కూడా పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఆ భూములకు పరిహారం చెల్లింపు విషయంలో మాత్రం రైతులు తగ్గడంలేదు.

**- ఎకరానికి రూ. 2 కోట్లు డిమాండ్**

ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణకు కావలసిన భూమిలో రైతులకు సంబంధించి వ్యవసాయ, అసైన్డ్ భూములు, లేఔట్ ప్లాట్లు, నివాస గృహాలు ఉన్నాయి. దీంతో భూసేకరణ ప్రక్రియలో భాగంగా జిల్లా మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరు ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు తదితర నేతలు ఆఫీసర్లతో కలిసి గత ఎడాది నవంబర్ 7న 3 గ్రామాల రైతులు, ప్రజలతో సమావేశమై చర్చలు జరిపారు. ఈసందర్భంగా తమకు భూమికి బదులు భూమి ఇవ్వాల్సిందేనని రైతులు డిమాండ్ చేశారు. కానీ అది సాధ్యమయ్యే పని కాదని, మార్కెట్ రేటు అనుగుణంగా పరిహారం చెల్లిస్తామంటూ అధికారులు సర్వే పూర్తి చేశారు. అనంతరం పలుమార్లు రైతులతో అధికారులు సమావేశం నిర్వహించారు. కొద్ది రోజుల కింద నిర్వహించిన సమావేశంలో ఎకరాకు రెండు కోట్ల పరిహారం చెల్లించాలని రైతులు పట్టుబట్టారు. ప్రభుత్వం నుంచి ఎకరాకు రూ. 98 లక్షలు ఇప్పించేందుకు తాను కృషి చేస్తానని కలెక్టర్ డాక్టర్ సత్యశారద చెప్పినప్పటికీ నిర్వాసితులు అంగీకరించలేదు.

**మరోమారు చర్చలు**

ప్రభుత్వం మాత్రం మామునూర్ ఎయిర్‌పోర్టు పునరుద్ధరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించింది. మరోపక్క భూసేకరణ కోసం పెట్టుకున్న గడువు ఈనెల 30తో ముగియనుంది. మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో మరోమారు వరంగల్ కలెక్టర్‌తోపాటు మరికొందరు అధికారులు భూనిర్వాసితులతో ఒకటి రెండు రోజుల్లో సమావేశం కానున్నట్లు సమాచారం. ఈ దఫా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. రైతులు అంగీకరించి ముందుకు వస్తే ఫైనల్‌గా ఎకరానికి రూ. కోటి నుంచి కోటి 5 లక్షల వరకు చెల్లించేందుకు ప్రభుత్వం రెడీగా ఉందని సమాచారం. ఈ పరిహారానికి రైతులు కూడా ఓకే చెప్పే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చర్చలు గనక సఫలీకృతం అయితే మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు అడ్డంకులన్నీ తొలగిపోయి త్వరలోనే నిర్మాణ పనులు కూడా ప్రారంభంకానున్నాయి.

# ఎంవీఐ నివాసంలో ఏసీబీ రైడ్స్

మానుకోటలోని నివాసంలో తనిఖీలు

బంధువుల ఇండ్లలోనూ సోదాలు

లంచం తీసుకుంటూ గతంలో సస్పెండైన గౌస్‌పాషా

అక్షరదర్బార్, మహబూబాబాద్: మానుకోటలో ఏసీబీ రైడ్స్ కలకలంరేపాయి. లంచం తీసుకుంటూ గతంలో సస్పెండైన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గౌస్‌పాషా నివాసంలో ఇవాళ అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న ఆరోపణలతో అధికారులు దాడులు చేశారు. కురవి రోడ్డులో గల ఆయన ఇంటితోపాటు మహబూబాబాద్, హైదరాబాద్, జమ్మికుంటలోని బంధువుల నివాసాల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. అవినీతి ఆరోపణనలపై ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. గతంలో మహబూబాబాద్‌లో జిల్లా రవాణాశాఖ అధికారిగా పనిచేసిన సమయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.





# వేతన వెతలు

మూడు నెలలుగా ఎదురుచూపు

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు మూడు నెలలుగా వేతనాలు లేక అప్పులు చేసి కుటుంబాలను వెల్లడిస్తున్నారు. వారికి సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి పని జరిగే ప్రదేశంలో పనుల్లో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తారు. ముఖ్యంగా కూలీలకు నిత్యం పనులు కల్పించేందుకు క్షేత్ర సహాయకులు అహర్నిశలు శ్రమించే ఉపాధి హామీ సిబ్బంది ని ప్రభుత్వ ఉన్నత అధికారులు పట్టించుకునే దాఖలాలు లేవు. మొగుళ్లపల్లి మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మరో ఇద్దరు సహాయకులు ఉన్నారు. ఉపాధి సిబ్బందికి మూడు నెలలకు సంబంధించి వేతనాలు రూ. లక్షల్లో ఇవ్వాల్సి ఉంది. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పనులకు వచ్చిన కూలీల పేర్లు క్షేత్రసహాయకులు నమోదు చేసుకుని, వారి చిత్రాలు తీసే యాప్లో నిక్షిప్తం చేస్తారు. పని పూర్తయిన తర్వాత మరో దఫా చిత్రం తీసి అందులో పొందుపరచాలి. కూలీలతో సమానంగా ఎండలో పనులు చేస్తున్నా సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 18 ఏళ్ల నుంచి ఉపాధి హామీలో పని చేస్తున్న తమకు ఎలాంటి ఉద్యోగ భద్రత కూడా లేదని క్షేత్రసహాయకులు వాపోతు న్నారు. సకాలంలో వేతనాలు అందజేస్తే బాగుంటుంది. మూడు నెలల నుంచి వేతనాలు రాకుంటే మేం ఎలా బతకాలి. అని వారు ఉన్న అధికారులనుప్రాధేయ పడుతున్నారు. ఇప్పటికైనా మాకు గడిచిన మూడు నెలల వేతనాలను వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ ను వారు కోరారు.

# జంక్షన్లలో నీడ తెరలు

వాహన దారుల సౌలభ్యం కోసం ఏర్పాటు : మేయర్

అదాలత్ ప్రాంతంలో నీడ తెరల పరిశీలన



అక్షరదర్బార్, హనుమకొండ: వేసవి దరిమిలా మహానగరం పరిధిలోని సిగ్నల్ జంక్షన్ల వద్ద గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నీడ తెరలను ఏర్పాటు చేస్తుంది. వాహన దారుల సౌలభ్యం కోసం వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హన్మకొండ పరిధి అదాలత్ సిగ్నల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుతున్న క్రమంలో నగర పరిధిలోని హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుంచి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని, ఎండ తీవ్రత నేపథ్యంలో రక్షణ కోసం జీడబ్ల్యూఎంసీ తరపున నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. హన్మకొండ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లు అయిన అదాలత్ జంక్షన్, పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్, అశోక జంక్షన్, ములుగు రోడ్ జంక్షన్, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతంలో పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ, పోస్టాఫీస్ జంక్షన్, అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూ భారతితో మోక్షం

- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ
- 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: ధరణి కారణంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూసమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలసి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ చెక్కులను 15 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి



అక్షరదర్బార్, హనుమకొండ: సుదీర్ఘకాలంగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని పని చేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని దివంగత జర్నలిస్టుల ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ దివంగత ఎం సుధాకర్ రావు ప్రాంగణంలో క్యాతం విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాద దాడిని ఖండించి మృతులకు సంతాపం తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య హాజరై మాట్లాడారు. దివంగత జర్నలిస్టు కుటుంబ సభ్యులకు యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటూ మీడియా అకాడమీ ద్వారా రావలసిన పెన్షన్ సౌకర్యంతో పాటు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. అర్హులైన దివంగత జర్నలిస్టు కుటుంబానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద డబుల్ బెడ్ రూములు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం సర్వసభ్య సమావేశం పలు తీర్మానాలు చేసింది. దివంగత జర్నలిస్టు కుటుంబానికి అందజేస్తున్న పెన్షన్ ఐదు సంవత్సరాలు కాకుండా పూర్తి కాలం ఇవ్వాలని, దివంగత జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా విద్యను అందించాలని, దివంగత జర్నలిస్టు కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో దివంగత జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని తీర్మానం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి సమంత కుమారి, ఉపాధ్యక్షులుగా పోలు దేవకి, ప్రధాన కార్యదర్శిగా చిర్ర మానస, సహాయ కార్యదర్శిగా ఎండీ ఆర్షియా తబసుమ్, కోశాధికారిగా క్యాతం విజయ, కార్యవర్గ సభ్యులుగా హెచ్ రజిత, వాడపల్లి కస్తూరి, ఆరూరి రాజేశ్వరి, బంక రమ, కే సుహాసిని, బి వసుమతిలను ఎన్నుకున్నారు.

# ఆపరేషన్ కర్రెగుట్టలు ఆపండి

- మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి
- * నార్త్ వెస్ట్ బస్తర్ బ్యూరో ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో లేఖ
- చర్చలకు సిద్ధంగా ఉన్నామని మరోమారు ప్రకటన

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలంటూ మావోయిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మావోయిస్టు నార్త్ వెస్ట్ బస్తర్ బ్యూరో ఇన్‌ఛార్జ్ రూపేష్ అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవన్ పేరుతో లేఖను విడుదల చేశారు. శాంతి చర్చలకు ముందుకు రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని మరోమారు ప్రకటించారు. ప్రధానంగా బీజాపూర్ - తెలంగాణ సరిహద్దులో జరుగుతున్న సైనిక ఆపరేషన్ వెంటనే ఆపాలని లేఖలో రూపేష్ కోరారు. అయితే కర్రెగుట్టలో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని శాంతి చర్చలకు ముందుకు రావాలన్న మావోయిస్టుల లేఖపై అటు పోలీసులు కానీ.. భద్రతా బలగాలు కానీ ఇంకా స్పందించలేదు. ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా శాంతి చర్చలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ములుగు జిల్లాలోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతూనే ఉంది.





# ఏ మొఖం పెట్టుకొని వస్తున్నవ్ ?

- * జర్నలిస్టులను మోసం చేశావ్
- * హామీలన్నీ విస్తరించి ప్రజలను వంచించావ్
- * రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఘనత మీది
- * మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఫైర్



అక్షరదర్బార్, హన్మకొండ: అధికారంలో ఉన్న పదేండ్లు అమలుకాని హామీలిచ్చి వరంగల్ ప్రజలను వంచించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ మొఖం పెట్టుకుని మళ్లీ నగరానికి వస్తున్నాడంటూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రశ్నించారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయిని మాట్లాడుతూ.. నగరానికి ఏటా రూ. 300 కోట్లు ఇచ్చి వరంగల్ ను అమెరికా, ప్యారిస్ చేస్తామన్న హామీ అమలైందా ? ప్రపంచం అబ్బురపడేలా జర్నలిస్టులకు ఇళ్లు కట్టించావా? మామునూర్ ఎయిర్ పోర్టు పునరుద్ధరణ చేశానని చెప్తావా ? కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పోరాడి సాధించానని అంటావా ? అని ప్రశ్నించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఘనత మీదని మండిపడ్డారు. సీఎంగా ఉండి ఏనాడైనా ప్రజలు బాధలు పట్టించుకున్నావా ? సామాన్యులను కలిసావా ? కనీసం ఎమ్మెల్యేలకైనా అపాయింట్మెంట్ ఇచ్చావా ? అంటూ మండిపడ్డారు. మంత్రులను కలవని చరిత్ర మీది అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సామాన్యులను సైతం కలిసే చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కరువుకాల్చి వాతపెట్టినా ప్రతిపక్షానికి పరిమితం చేసినా.. ఇంకా బుద్ధి మార్చుకోలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని మీకు వరంగల్‌లో సభ పెట్టే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. లక్షల కోట్లు అక్రమంగా సంపాదించిన డబ్బులతో దింపుడుకల్లెం ఆశతో పెడుతున్న సభ అంటూ ధ్వజమెత్తారు. సభ కోసం రెండువేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

## షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల అమలుకు మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ పిలుపునిచ్చారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు అధ్యక్షతన శుక్రవారం ఇక్కడ సమావేశం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు రక్షణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్రలు కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు మరికాల(జెడ్), అంకన్నగూడెం(జెడ్), వాడగూడెం(జెడ్), వీరభద్రారం(జెడ్), వెంకటాపురం(జెడ్)లలో వలస గిరిజనేతరులు ఆక్రమించారని, అక్రమ పట్టాలపై సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీర్ణ చట్టం( పెసా) అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి రాంబాబు, సోడి గోపి, కేక్కెం తేజ, నూరిటి నవదీప్, మిడియం అర్జున్, బొగ్గుల రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ వర్సెస్ రెవెన్యూ

- రెండు శాఖల మధ్య ఇసుక అక్రమ రవాణా చిచ్చు
- ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటున్న అధికారులు
- ఇసుక మాఫియాకు కొమ్ముగాస్తున్న ఓ తహసీల్దార్ !
- అక్రమ రవాణాకు అడ్డువస్తున్నాడని ఆర్ఐ బదిలీ !
- నాకు తెలియకుండా ట్రాక్టర్లు ఎందుకు పట్టుకున్నావ్ అంటూ ఆగ్రహం
- ఎస్సైపైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు

అక్షరదర్బార్, నిఘా టీం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పరిధిలోని ఓ మండలంలో రెవెన్యూ, పోలీస్ అధికారుల మధ్య ఇసుక అక్రమ రవాణా అంశం చిచ్చుపెట్టింది. దీంతో రెండు శాఖల అధికారుల మధ్య విభేదాలు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకునే స్థాయికి వెళ్లారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డు వస్తున్నాడనే నెపంతో.. ఆర్ఐని తహసీల్దార్ బదిలీ చేయించి అక్రమ రవాణాకు గేట్లు తెరిచారని స్థానికంగా టాక్. వారం క్రితం 'అక్షరదర్బార్' పత్రికలో వరసగా మూడు రోజులు ఇసుక మాఫియాపై వచ్చిన కథనాలు రెండు శాఖల్లో కలకలం రేపాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు కొందరు.. వార్త కథనాలను సాకుగా చూపి నెలసరి మామూళ్లు మరింత పెంచి సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. కంచే చేను మేసిన చందంగా.. మండలం నుంచి అక్రమంగా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న ఇసుకను అరికట్టాల్సిన ఓ రెవెన్యూ అధికారి ప్రభుత్వ టీచర్‌కు వంతపడుతూ అక్రమ దందాకు సహకరించడం ఎంతవరకు సబబు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను తహసీల్దార్ అడ్డుకోకుండా... అడ్డుకున్న పోలీసు అధికారులను సైతం తప్పుదోవ పట్టించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సదరు అధికారిపై ఉన్నతాధికారులు విచారణ చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కలెక్టర్ తోపాటు ఇతర ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.



### - అక్రమాల్లో ఆరితేరిన తహసీల్దార్ !

నడికూడ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన ప్రభుత్వ టీచర్ ఇతర రాష్ట్రాల కూలీలతో ఇసుక దందా చేస్తున్న విషయం స్థానికులకు బహిరంగ సత్యమే. అయిన పుటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీసు శాఖపై 'అక్షరదర్బార్' ఆరా తీయగా పలు ఆసక్తికర విషయాలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. జూనియర్ అసిస్టెంట్ నుంచి పదోన్నతి ద్వారా ప్రస్తుతం జిల్లా పరిధిలోని ఓ మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో చేరిన పుటి నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమయపాలన పాటించకుండా ఇష్టానుసారం విధులు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. మండలంలో ఇసుక మాఫియా కొనసాగుతుందని రైతులు మొరపెట్టుకుంటుండగా ఏమాత్రం స్పందించని సదరు అధికారి.. రాత్రింబవళ్లు కష్టపడి ఇసుక ట్రాక్టర్ పట్టుకుంటే నాకు తెలవకుండా ఎందుకు పట్టుకున్నావ్ అంటూ కొద్ది రోజుల క్రితం ఆర్ ఐపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆ ట్రాక్టర్లను విడిపించినట్లు సమాచారం.

### - ఎస్సైపైనా ఆరోపణలు

అంతేకాకుండా స్థానిక ఎస్ఐ సైతం పలుమార్లు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న సమయంలోనూ ఆయనపైనా తహసీల్దార్ ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఎస్ఐ సైతం ధీటుగా సమాధానం చెప్పినట్లు, సదరు అధికారి వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు వినికిడి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై తీవ్రంగా స్పందించి ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేశారు. అయితే ఇది గిట్టని తహసీల్దార్... ఎస్సై పై పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని టాక్. అక్రమ ఇసుక రవాణాను కొనసాగించాలనే ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిసింది. తన వద్ద పని చేసే ఆపరేటర్‌ను ఏజెంట్‌గా పెట్టుకొని ప్రైవేట్‌గా స్లాట్లు బుక్ చేస్తూ తన ఆపరేటర్ వద్ద స్లాట్ బుక్ చేసుకున్న వారికే రిజిస్ట్రేషన్లు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.